జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

ఖమ్మం

ఆదివారం | 16 | మార్చి | 2025 | పేజీలు:4



## నగరంలోని 35వ డివిజన్‌లో కమిషనర్ పర్యటన



- శానిటేషన్, ఇంజనీరింగ్ అధికారులతో కలిసి పరిశీలన
- ఖాళీ ప్రదేశాల్లో పిచ్చిమొక్కలు, మురుగునీరు తొలగించాలని ఆదేశం

వివరాలు 2లో

## ట్రాఫిక్ ఫ్రీ నగరంగా ఖమ్మాన్ని తీర్చిదిద్దుతాం

- రోడ్డు విస్తరణ పనులు వేగవంతంగా పూర్తిచేయాలి
- విశాలమైన రోడ్లతో ఈ ప్రాంతం అభివృద్ధి చెందాలి
- మంత్రి తుమ్మల నాగేశ్వరరావు
- తీగలవంతెన నిర్మాణ పనులను పరిశీలన
- అధికారులకు పలు సలహాలు, సూచనలు



**ఖమ్మం ప్రతినిధి (ప్రజా జ్యోతి) :** ట్రాఫిక్ ఫ్రీ నగరంగా ఖమ్మంను తీర్చిదిద్దేందుకు పటిష్ట చర్యలు తీసుకుంటున్నామని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖామాత్యులు తుమ్మల నాగేశ్వర రావు అన్నారు. శనివారం మంత్రి, ఖమ్మం కాల్వొడ్డులోని మున్నేరు నదిపై నిర్మిస్తున్న తీగల వంతెన నిర్మాణ పనుల పురోగతిని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తో కలిసి పరిశీలించారు. కేబుల్ బ్రిడ్జి నిర్మాణ పనుల పురోగతి వివరాలను మంత్రి అడిగి తెలుసుకున్నారు. కేబుల్ బ్రిడ్జి పనులు రెండు వైపులా నుంచి సమాంతరంగా చేపట్టాలని, జూన్ లోపు ఎరక్షన్ పనులు పూర్తి చేయాలని మంత్రి సూచించారు. అనంతరం మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ, ఖమ్మం పట్టణానికి మణిహారంగా ఉండే విధంగా, హైదరాబాద్ లోని దుర్గం చెరువు వద్ద ఉన్న మోడల్ లో లాగా మన ఖమ్మం నగర ప్రధాన నది మున్నేరుపై కేబుల్ బ్రిడ్జి నిర్మిస్తున్నామని అన్నారు. 180 కోట్లతో ప్రభుత్వం ఖమ్మం నగరంలో - మిగతా 2లో



## చివరి ఆయకట్టు వరకూ సాగునీరు అందిస్తాం..

- అన్నదాతల కష్టాన్ని కాపాడేందుకు పక్కా ప్రణాళికలు రూపొందిస్తాం
- సాగునీరు వృథా కాకుండా రైతులు ఉపయోగించుకోవాలి
- ఆధాయం ఎక్కువ వచ్చే ఆయిల్ ఫాం పంటలపై రైతులు దృష్టిసారించాలి
- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్
- నాగులవంచ, సీతంపేట రైతులతో కలిసి క్షేత్రస్థాయిలో సాగర్ కాలువ ఆయకట్టు పరిశీలిన

**ఖమ్మం ప్రతినిధి, (ప్రజా జ్యోతి) :** సాగర్ జలాలు కాలువ ద్వారా సరఫరా అవుతున్న సాగునీరు ఆయకట్టు చివరి ప్రాంతాలకు అందేలా సమతుల్యతను పాటించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. శనివారం కలెక్టర్ చింతకాని మండలంలో పర్యటించారు. అధికారులతో కలిసి మండలంలోని నాగులవంచ, సీతంపేట గ్రామాల్లో సాగర్ కెనాల్ ద్వారా ఆయకట్టుకు సీతంపేట మేజర్ కాల్వ ద్వారా వదులుతున్న సాగునీటి ప్రవాహాన్ని పరిశీలించారు. ఆనతరం కలెక్టర్ స్థానిక రైతులతో కలిసి సాగర్ ఆయకట్టు కెనాల్ గుండా నడుచుకుంటూ వారితో ముచ్చటించారు. కెనాల్ గట్టు వద్ద కూర్చోని సాగునీరు పై రైతుల అభిప్రాయాలు వాస్తవాలను చెప్పమన్నారు. పోలాల్లో పంటల పరిస్థితి, సరిపడా సాగునీరు వస్తుందా, ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా, కరెంటు సమస్యలు ఏర్పడుతున్నాయా అంటూ రైతులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. మండలంలో ఇప్పుడు సాగునీటి సమస్యలు లేవని మరికొన్ని రోజులు ఆయకట్టుకు సజావుగా నీరు ఇస్తే పంటలకు ఏలాంటి నష్టం ఉండదని చెప్పారు. మార్క్ ఫెడ్ ద్వారా మొక్కజొన్న కొనుగోలుకు కేంద్ర ఏర్పాటుకు ప్రభుత్వం దృష్టికి తీసుకెళతానన్నారు. చెరువులు, ఎన్ఎస్పి కాల్వకట్టలు ఆక్రమణకు గురవకుండా చర్యలు చేపట్టాలన్నారు. నాగులవంచలో ఎస్బిఐ శాఖ, ఆధార్ కేంద్రం, శాఖా గ్రంధాలయాల ఏర్పాటుకు చర్యలు చేపట్టాలన్నారు. పామాయిల్ పంటపై రైతులకు అవగాహన కల్పించాలని, లాభదాయక పంటలపై రైతుల దృష్టి మల్లేలా చూడాలని అన్నారు. పామాయిల్ పంట - మిగతా 2లో

వర్గీకరణ తర్వాతే గ్రూప్స్ నియామకాలు చేపట్టాలి

ఎస్సీల్లో ఏబిసిడి కేటగిరి లేకుండానే గ్రూప్స్ నియామకాలు తగునా...!

కల్లూరులో ఎమ్మార్పీఎస్ 3 వ రోజు రిలే నిరాహార దీక్షలు

4లో

## ఎస్సీ వర్గీకరణ తక్షణమే అమలు చేయాలి



## చివరి ఆయకట్టు వరకూ సాగునీరు అందిస్తాం

(మొదటి పేజీ తరువాయి..)



ఎంతో లాభదాయకమని, చీడపీడలు ఉండవని, కోతుల బెడద ఉండదని, మార్కెట్ లో మంచి డిమాండ్ ఉందని కలెక్టర్ అన్నారు. అన్ని ఖర్చులు పోనూ, ఎకరానికి లక్షకు తగ్గకుండా ఆదాయం వస్తుందని, ప్రభుత్వం పంటకు సబ్సీడీ కూడా యిస్తుందని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, సాగునీటి సరఫరా సమర్థవంతంగా జరిగేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. కాల్వ ద్వారా నీరు ఆయకట్టు చివరి ప్రాంతాలకు చేరకుండా ఎగువ ప్రాంతాల్లోని రైతులు మోటర్లు, పంప్‌సెట్లు ఉపయోగించి నీటిని వినియోగిస్తున్న పరిస్థితులను ఎప్పటకప్పుడు గమనించాలన్నారు. రైతుల పంటలను కాపాడేందుకు అన్ని అవసరమైన చర్యలు తీసుకుంటామన్నారు. రైతులు ఎవరూ అందోళన పడవద్దని సూచించారు. సాగునీటి సరఫరా పద్ధతులు మెరుగు పరిచేందుకు తగిన చర్యలు చేపడుతామని కలెక్టర్ రైతులకు భరోసా కల్పించారు. అధికారులు అప్రమత్తంగా ఉంటూ నీటి సరఫరా పర్యవేక్షించాలని, ఎత్తిపోతల పథకాలకు, వ్యవసాయానికి విద్యుత్ సరఫరా లోటు రాకుండా చూడాలన్నారు. గ్రామపంచాయతీ కార్యదర్శులు, అధికారుల ద్వారా ఎప్పటికప్పుడు సాగునీటిని పర్యవేక్షణ చేయాలని, సాగు నీరు ఎక్కడ దారి మల్లకుండా చూడాలన్నారు. లస్కర్ లందరూ కాల్వపై అప్రమత్తంగా పనిచేయాలని ఆదేశించారు. కలెక్టర్ పర్యటన సందర్భంగా జిల్లా వ్యవసాయ అధికారి పుల్లయ్య, వ్యవసాయ సహాయ సంచాలకులు విజయ చంద్ర, ఇర్రిగేషన్ ఇఇ రామకృష్ణ, ఏఇ లు మహేష్, సురేష్, సందీప్, ట్రాన్స్కో ఏఇ ఉమామహేశ్వరి, మండల తహసీల్దార్ ఆనంతరాజు, ఏఇఓ కల్యాణి, అధికారులు, తదితరులు ఉన్నారు.

## ట్రాఫిక్ ఫ్రీ నగరంగా ఖమ్మాన్ని తీర్చిదిద్దుతాం

(మొదటి పేజీ తరువాయి )



కేబుల్ బ్రిడ్జి నిర్మిస్తుందని, బ్రిడ్జి నిర్మాణ పనులకు 141 కోట్లు, 39 కోట్లు భూ సేకరణ పరిహారానికి కేటాయించడం జరిగిందని అన్నారు. 24 నెలల వ్యవధిలో పనులు పూర్తి చేయాల్సి ఉన్నప్పటికీ ప్రారంభంలో పనులు కొంత ఆలస్యమయ్యాయని అన్నారు. ప్రస్తుతం పనులు వేగవంతంగా జరుగుతున్నాయని, వర్షాకాలం కంటే ముందు తూర్పు భాగం పనులు పూర్తి చేసుకుంటామని , అనంతరం పడమర వైపు పనులు చేపట్టి ప్రజలకు అందుబాటులోకి తీసుకుని వచ్చే విధంగా కృషి చేస్తున్నామని అన్నారు. కేబుల్ బ్రిడ్జ్ నిర్మాణం కోసం అవసరమైన భూ సేకరణ, చిన్న, చిన్న వ్యాపారులకు అవసరమైన సహకారం ప్రభుత్వ నుంచి అందించేందుకు కలెక్టర్ అధ్యక్షతన ప్రయత్నాలు జరుగుతున్నాయని అన్నారు. బ్రిడ్జ్ నిర్మాణంలో ఎటువంటి ఆస్తి కోల్పోయిన జీవనోపాధి కోల్పోకుండా చర్యలు తీసుకుంటామని అన్నారు. కేబుల్ బ్రిడ్జి నిర్మాణం వల్ల ఎవరు కూడా నష్ట పోవడానికి వీలులేదని అన్నారు. కేబుల్ బ్రిడ్జ్ కు సంబంధించిన అప్రోచ్ రోడ్డు ను 6 లైన్ రోడ్డుగా అభివృద్ధి చేయాలన్నారు. రహదారులు విశాలంగా ఉంటే పట్టణ ప్రజలకు, వ్యాపారస్తులకు మంచి లాభం ఉంటుందని అన్నారు. ప్రజల కోరిక మేరకు ఖమ్మం నగరంలో రోడ్డు విస్తరణ పనులు చేపడుతున్నామని అన్నారు. విశాలమైన రహదారులతో త్వరగా అభివృద్ధి సాధ్యం అవుతుందని అన్నారు. బైపాస్ రోడ్డు, కస్బా బజార్ లో రోడ్డు విస్తరణ చేయడం వల్లే అక్కడ అభివృద్ధి సాధ్యమైందని మంత్రి గుర్తు చేశారు. ఆగస్టు 15 నాటికి ఖమ్మం మీదుగా రాజమండ్రి గ్రీన్ ఫీల్డ్ హైవే పూర్తవుతుందని అన్నారు. పొన్నెకల్ నుండి ఇల్లందు క్రాస్ రోడ్డుకు జాతీయ రహదారికి అమరావతి రాజధాని రోడ్డు కనెక్ట్ చేస్తూ 120 కోట్లు మంజూరు చేసామన్నారు. ఖమ్మం పట్టణం ట్రాఫిక్ ఫ్రీ చేసే దిశగా రాజమండ్రి, అమరావతి జాతీయ రహదారుల నిర్మాణం, వాటిని కనెక్ట్ చేసేందుకు కూడా పనులు మంజూరు చేసామన్నారు. సకాలంలో జాతీయ రహదారుల నిర్మాణం పూర్తి చేసేందుకు అవసరమైన భూసేకరణ, పనులు వేగవంతంగా చేసేం దుకు సహాయ, సహకారాలను కలెక్టర్ అందిస్తున్నారని, రోడ్డు నిర్మాణ పనులకు ప్రజలు, మీడియా పూర్తిగా సహకరించాలని మంత్రి కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, ఆర్ అండ్ బి ఎస్.ఈ. హేమలత, ఈ.ఈ. యుగేందర్, ఖమ్మం ఆర్డీఓ నరసింహా రావు, ఖమ్మం అర్బన్ తహసిల్దార్ రవి కుమార్, ఆర్ అండ్ బి డిఈ చంద్ర శేఖర్, జెఈ విశ్వనాథ్, విద్యుత్ శాఖ ఏఈ క్రాంతి సిన్హా, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# సేవకు చిరునామా 'నామా'

- ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఘనంగా మాజీ ఎంపీ నామ జన్మదిన వేడుకలు
- నియోజకవర్గ కేంద్రాల్లో పెద్దఎత్తున సేవా కార్యక్రమాలు
- నామ క్యాంప్ కార్యాలయంలో పుట్టిన రోజు వేడుకలులి



**ఖమ్మం ప్రతినిధి, (ప్రజా జ్యోతి) :** ప్రజల సేవ కొరకు నిత్యం పరితపించే నాయకుడు, సేవకు చిరునామా అయిన బిఆర్ఎస్ లోక్‌సభ పక్ష మాజీ నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వర రావు పుట్టినరోజు సందర్భంగా ఉమ్మడి ఖమ్మం జిల్లా వ్యాప్తంగా అన్ని నియోజకవర్గ కేంద్రాలు, మండల కేంద్రాల్లో పార్టీ శ్రేణులు, అభిమానులు, శ్రేయోభిలాషులు ఆయన జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. అంతేకాకుండా జిల్లా వ్యాప్తంగా నామ అభిమానులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు ఆయా మండలాల్లోని పలు దేవాలయాల్లో పూజలు నిర్వహించారు. ఖమ్మం కార్పొరేషన్, ఎన్ఎస్‌పీ క్యాంప్, రామగిరిలోని శ్రీ సీతారామాంజనేయ స్వామి ఆలయంలో నామ పుట్టినరోజు సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. క్యాంప్ కార్యాలయ ఇంచార్జి కనకమేడల సత్యనారాయణ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా నామ కుటుంబ సభ్యుల గోత్ర నామంపై అర్చన నిర్వహించి, స్వామివారికి విశేష పూజలు నిర్వహించి, వేదపండితుల ఆశీర్వాదం పొందారు. ఆ తర్వాత ఖమ్మంలో జూబ్లీపుర లోని నామ క్యాంప్ కార్యాలయంలో జరిగిన జన్మదిన వేడుకల్లో కేక్ కట్ చేసి స్వీట్స్ పంపిణీ చేశారు. ఈ వేడుకకు ముఖ్య అతిధులుగా డీసీసీబీ మాజీ చైర్మన్ కూరాకుల నాగభూషణం, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఆర్జేసీ కృష్ణ ఆధ్వర్యం లో కేక్ కట్ చేసి మాట్లాడినారు. ఆర్జేసీ కృష్ణ మాట్లాడుతూ, ప్రస్తుత ప్రభుత్వంపై ప్రజల్లో అసంతృప్తి మొదలైందని, నామ లాంటి వ్యక్తులు మళ్లీ పార్టీని ఏకతాటిపైకి తీసుకురావాల్సిన అవసరం ఉందని, రాబోయే కాలంలో నామను గెలిపించుకోవాల్సిన బాధ్యత మనందరి మీద ఉందని అన్నారు. అలాగే, భగవంతుడు నామకు ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలు ప్రసాదించాలని ప్రార్థిస్తున్నాను అని ఆయన పేర్కొన్నారు. కూరాకుల మాట్లాడుతూ నామ నిస్వార్ధ సేవకుడని, నామ రాష్ట్రానికి నిధులు విషయంలో నాడు పార్లమెంట్ లో చేసిన పోరాటంతో పాటు, జిల్లాకు సాధించిన నిధుల విషయం బిఆర్ఎస్ హాయంలో జరిగిన అభివృద్ధి గురించి కొనియాడారు. ఖమ్మం రూరల్ బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు బెల్లం వేణు మాట్లాడుతూ నామ రాజకీయాల్లో రాక ముందు నుండే ఎన్నో సేవ కార్యక్రమాలు చేశారని చెప్పారు. 2009, 2019 పార్లమెంట్ ఎన్నికల్లో లక్ష పైగా మెజార్టీ సాధించి 15వ లోక్ సభ సమయంలో తన పార్లమెంట్ నియోజకవర్గంలో ఒక లక్ష ఇరవై ఐదు వేలకు పైగా గ్యాస్ కనెక్షన్స్, ఆరవై వేలకు పైగా ఇజ్జత్ రైల్వే పాసులు అందించిన భారతదేశంలోని ఏకైక ఎంపీ నామ అన్నారు. ఖమ్మం పార్లమెంట్ నియోజకవర్గంలో ఏ గ్రామంలో చూసిన నామ చేసిన సేవ కార్యక్రమాలు, అభివృద్ధి కనిపిస్తుందని ఈ సందర్భంగా గుర్తు చేసారు. బిఆర్ఎస్ నేత కెసిఆర్, వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నేతృత్వం రాబోయే రోజుల్లో బిఆర్ఎస్ పార్టీ మరల అధికారంలో వస్తుందని, మొన్న పార్లమెంట్ ఎన్నికల్లో జరిగిన పొరపాటు మరల జరగకుండా నామ ను మంచి మెజార్టీతో గెలిపించుకోవాలన్నారు. బిఆర్ఎస్ వైరా రూరల్ మండలపార్టీ అధ్యక్షులు బాణాల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ నామ గెలిచిన, ఓడిన రాజకీయాల్లో రాక ముందు నుండే నిత్యం ప్రజాసేవకు పరితపించే నాయకుడు అన్నారు. రాజకీయాల్లోకి వచ్చిన నాటి నుండి బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం పాటుపడుతూ పాటుపడుతూ ప్రపంచాన్నే గడ గడలాడించిన కరోనా లాంటి విపత్తు సమయంలో రాష్ట్రంలోని ఐదు జిల్లాలో శానిటైజర్, మాస్కులు పంపిణి చేయడంతో పాటు అనేక సేవ కార్యక్రమాలు చేయటంతో ఎంతో మందికి మెరుగైన వైద్యం అందించటానికి ఆపద్బాంధవుడులా ఆదుకున్నారని, అంతే కాకుండా ఉమ్మడి జిల్లాకు ఆరు అంబులెన్సులు నాడు తన నిధులు నుండి అందించారన్నారు. యాదవ సంఘం జిల్లా మహిళా అధ్యక్షురాలు, స్వర్గీయ చిత్తారు శ్రీహరి భార్య ఇందుమతి మాట్లాడుతూ నామ రాజకీయ రంగంలో రాక ముందు నుండే నామ తన ట్రస్టును ద్వారా ఎన్నో ఏండ్లుగా ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజలకు అనేక సేవా కార్యక్రమాలు చేశారని, మహిళలకు కుట్టు మిషనలు పంపిణి తో పాటు నాడు ఉమ్మడి రాష్ట్రంలో జిల్లాలో నీటి ఎద్దడి వున్నా ప్రాంతాల్లో నామ ముత్తయ్య మెమోరియల్ ట్రస్ట్ మంచి ట్యాంకర్ ద్వారా తాగు నీరు అందించారని తెలిపారు. బిఆర్ఎస్ హయాంలో మహిళలకు అన్ని విషయాల్లో ప్రాధాన్యత ఇస్తూ పలు అవకాశాలు కల్పించారని, నామ నాగేశ్వరరావు లాంటి నాయకులు మరింత కాలం పాటు ప్రజా సేవలో ఉండాలని కోరారు.

ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ బెల్లం ఉమ, నాయకులు తన్నీరు రవి, ఏదునూరి శ్రీను, సీనియర్ తెలుగుదేశం పార్టీ నాయకులు యాకుబ్, కృష్ణప్రసాద్, బాలకృష్ణ ఫ్యాన్స్ అధ్యక్షులు తాళ్లూరి శ్రీనివాస్, కొడగంటి ఆంజనేయులు, బిసి నాయకులు అప్పారావు, షేక్ సైదా, దినేష్, ఖమ్మం రూరల్ మండలం నుండి ఏర్పుల రాజా, కొంపెల్లి సురేష్, ఎలిశెట్టి కృష్ణ, మహిళా నాయకులు భూక్యా జ్యోతి, గద్దెల మరియమ్మ, గ్లోరీ, బిందు, చిలకాబత్తిని స్వరాజ్యంతో పాటుగా నామ సేవా సమితి నాయకులు పాల్వంచ రాజేశ్, చీకటి రాంబాబు, సరిపూడి గోపి సందేశ్, రేగళ్ల కృష్ణప్రసాద్ , పగడాల రవి, పోట్ల నితీష్, షారుక్ అర్ఫాత్, హర్ష, సాయి కుమార్ తదితరులు పాల్గొన్నారు.





# నగరంలోని 35వ డివిజన్‌లో కమిషనర్ పర్యటన





**ఖమ్మం ప్రతినిధి (ప్రజా జ్యోతి) :** శనివారం ఉదయం శానిటేషన్ మరియు ఇంజనీరింగ్ విభాగాల అధికారులతో కలిసి 35వ డివిజన్‌ను పరిశీలించి అక్కడ నిర్వహిస్తున్న శానిటేషన్ పనులను ఎలా చేస్తున్నారు ఎక్కడెక్కడ చేస్తున్నారనేది పరిశీలిస్తూ., రహదారుల వెంట ఖాళీగా ఉన్న ప్రదేశాల్లో పిచ్చిమొక్కలు పెరిగి, మురుగునీరు నిల్వ ఉంటుండటంతోపాటు చెత్త వేసినట్లు వేస్తున్నారని గుర్తించి. ఈ నేపథ్యంలో, ఆయా ప్రాంతాలను శుభ్రం చేయించి మొక్కలు నాటి, ఆ ప్రదేశాన్ని గ్రీన్ బెల్ట్‌గా మార్చాలని అధికారులకు సూచించారు. అలాగే, డివిజన్‌లో నిర్మాణంలో ఉన్న పార్కును సందర్శించి, దానిని మరింత అహ్లాదకరంగా తీర్చిదిద్దేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించాం, పార్క్‌కు ఆనుకుని ఉన్న కాలువపై స్లాబ్ వేయాలని అధికారులను ఆదేశించాం. డివిజన్‌లో ఎక్కడా నీరు నిల్వ ఉండకుండా కాలువ నిర్మాణ పనులు చేయించాలని, ఎక్కడైనా నీరు నిల్వ ఉంటే, దానిని నా దృష్టికి తీసుకువచ్చి తక్షణ పరిష్కారం కోసం చర్యలు చేపట్టాలని సూచించారు.

# విద్యార్థులకు పరీక్ష సామగ్రి పంపిణీ చేసిన అంజన్న



**కూసుమంచి, మార్చి 15, (ప్రజా జ్యోతి) :** కూసుమంచి మండలం జీళ్ళచెరువు గ్రామంలోని ఉన్నత పాఠశాలలో చదువుతున్న పదో తరగతి విద్యార్థులకు పరీక్ష సామాగ్రిని ఆ స్కూల్ పూర్వ విద్యార్థి, సీనియర్ జర్నలిస్ట్ పెండ్ర అంజయ్య స్వంత ఖర్చులతో అందజేశారు. శనివారం పాఠశాల ఆవరణంలో జరిగిన కార్యక్రమానికి హాజరైన పెండ్ర అంజయ్య విద్యార్థులకు పరీక్షసామాగ్రిని వితరణ చేయగా హాజరైన పాఠశాల ప్రధానోపాధ్యాయుడు తుమ్మా శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు పంపిణి చేశారు. పెండ్ర అంజయ్య గత పదేళ్ళుగా విద్యార్థులకు పరీక్ష సామాగ్రిని పంపిణి చేస్తున్నారు. అలాగే గత కొద్ది రోజుల క్రితం పాఠశాల విద్యార్థులందరికి ప్లేట్లు వితరణ చేయగా ఉన్నతగా చదువుతున్న విద్యార్థులకు ఆర్థిక చేయూతను అందించారు. అనాథ పిల్లలకు చదువు చెప్పిస్తున్నారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు తుమ్మా శ్రీనివాస్ మాట్లాడుతూ జీళ్ళచెరువు పాఠశాల అభివృద్ధి కోసం పూర్వ విద్యార్థులు అనేక రకాలుగా సహాయ సహకారాలు అందజేస్తున్నారని అన్నారు. పాఠశాల కోసం కానీ, విద్యార్థుల కోసం ఏదైనా సహాయం కావాలని అడిగితే తక్షణమే స్పందించి సహాయం చేయడంలో పెండ్ర అంజయ్య ముందుంటారని అన్నారు. విద్యార్థులు మంచి రిజల్ట్ తీసుకోస్తారనే నమ్మకం ఉందన్నారు. పెండ్ర అంజయ్య మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధి కోసం ఎల్లప్పుడూ తన వంతు కృషి ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థి, జర్నలిస్ట్ కొండా శ్రీనివాస్ రావు, సోషల్ మీడియా అధ్యక్షుడు బెజవాడ శ్రీకాంత్, ఉపాధ్యాయులు జి.మల్లయ్య, కె. చంద్రశేఖర్, ఎన్. నర్సింహారావు, కె. కృష్ణయ్య, వై పద్మజ, అరుణ, నిరజ, సుధారాణి, తదితరులు పాల్గొన్నారు.

# దివ్యాంగులకు ఉచిత బస్‌పాస్‌లు పంపిణీ

**కల్లూరు, మార్చి 15, (ప్రజా జ్యోతి) :** మండల పరిధిలోని రఘునాథ గూడెం గ్రామపంచాయతీలో శుక్రవారం అర్హులైన దివ్యాంగులకు కల్లూరు న్యూ ప్రతాప్ ల్యాబ్,ఎక్స్ రే యజమాని పెడకంటి రామకృష్ణ ఆర్థిక సహకారంతో సత్తుపల్లి ఆర్టీసీ డిపో వారి చేత ఉచితంగా బస్ పాస్ లను పంపిణీ చేశారు.ఆర్టీసీ వారు అందించే బస్ పాస్ లతో పల్లె వెలుగు,ఎక్స్ప్రెస్,డీలక్స్ బస్సులలో 50% రాయితీతో ప్రయాణించవచ్చునని అన్నారు.ఒక్కొక్క ఐడి కార్డుకు అయ్యే ఖర్చు ను పెడకంటి రామకృష్ణ ఆర్థిక సహకారంతో గ్రామపంచాయతీ పరిధిలోని అర్హులైన దివ్యాంగులందరికీ అందించటం జరుగుతుందని అన్నారు.రఘునాథ గూడెం గ్రామపంచాయతీ పరిధిలో రఘునాథబంజర నుండి అర్హులైన దివ్యాంగులు ఈ బస్సు పాస్ లను అందుకున్నట్లు ఆర్టీసీ వారు తెలిపారు.సుదూర ప్రాంతమైన సత్తుపల్లి కి వచ్చి దివ్యాంగులు బస్సు పాస్ లు తీసుకోవడం వ్యయ ప్రయాసలతో కూడుకున్న విషయం కావడంతో తమ స్వగ్రామంలో క్యాంపు ఏర్పాటు చేసి ఉచితంగా దివ్యాంగులందరికీ బస్ పాస్ లు అందించాలని సంకల్పంతో ముందుకు వచ్చి ఆర్థిక సహకారం అందించిన పెడకంటి రామకృష్ణను పలువురు గ్రామస్తులు అభినందించారు. ఈ కార్యక్రమంలో విలేజ్ బస్సు ఆఫీసర్ కిన్నెర. ఆనందరావు,సిబ్బంది కంచి.శాంసన్ పలువురు గ్రామస్తులు దివ్యాంగులు పాల్గొన్నారు.






## స్మశాన వాటికపై అధికారుల ప్రత్యేక దృష్టి

**ఖమ్మం ప్రతినిధి (ప్రజా జ్యోతి) :** కాలవొడ్డులోని స్మశాన వాటికను కమిషనర్ అధికారులతో పరిశీలించి, అక్కడికి వచ్చే ప్రజలకు అవసరమైన సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయా లేదా అనే విషయాన్ని సమీక్షించింది. స్మశాన వాటికలో తాగునీరు, కూర్చోవడానికి చైర్లు, వెలుతురు, శుభ్రత వంటి అవసరమైన వసతుల కొరత ఉంటే వాటిని తక్షణమే అందుబాటులోకి తేవాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూడాలని, అవసరమైన సౌకర్యాలను సమర్థవంతంగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు.

## వికసత్ భారత్ యూత్ పార్లమెంట్ పోస్టర్ ఆవిష్కరణ

**ఖమ్మం ప్రతినిధి, (ప్రజా జ్యోతి) :** వికసిత్ భారత్ 2047లో భాగంగా కేంద్ర యువజన వ్యవహారాల మంత్రిత్వ శాఖ రూపొందించిన యూత్ పార్లమెంట్ పోస్టర్‌ను ఎస్.ఆర్.బి.జి.ఎన్.ఆర్ కళాశాల ప్రిన్సిపల్ డా.మొహ్మద్ జాకిరుల్లా శనివారం ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు వన్ ఎలక్షన్ –వన్ నేషన్ అనే అంశంపై మై భారత్‌పోర్టల్ ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకుని ఒక నిముషం వీడియో అప్ లోడ్ చేయాలని తెలిపారు.ఎక్కువ మంది విద్యార్థులు నమోదు చేసుకుని ఖమ్మం జిల్లా ఖ్యాతిని చాటాలని సూచించారు.దేశభక్తి, రాజ్యాంగ విలువల పట్ల యువత ద్రుష్టి కేంద్రీకరించాలన్నారు.జాతీయ స్థాయిలో అంశం, ఆన్లైన్ ద్వారా వికసిత్ భారత్ అంటే ఏమిటి? అంశం పై ఒక నిముషం వీడియో అప్ లోడ్ చేయాలని తెలిపారు.కార్యక్రమంలో ఐ.క్యూ.ఏ.సి కోఆర్డినేటర్ డా.ఎం.సునంద, వైస్ ప్రిన్సిపాల్స్ ఏ.ఎల్.ఎన్ శాస్త్రి,డా.బానోత్ రెడ్డి, అధ్యాపకులు డా.సుజిత్ రెడ్డి,డా.కార్తీక్,డా.ఎం.పిచ్చయ్ పాల్గొన్నారు.



## బలంతుల పెద్ద నాగయ్యకు విప్లవం నివాళులు



**రఘునాథపాలెం, (ప్రజా జ్యోతి) :** కోటపాడు గ్రామ నాయకుడు అమరుడు కామ్రేడ్ బలంతుల పెద్ద నాగయ్య మొదటి వర్ధంతి సవాద్ జరపడం జరిగింది ఈ సభలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ రఘునాథపాలెం మండల కార్యదర్శి కేలోతు లక్ష్మణ్ మాట్లాడుతూ మొదటి నుంచి కమ్యూనిస్టు భావాజాలం తో ఉన్నటువంటి కుటుంబం ఆ కుటుంబంలో నుంచి సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీ గ్రామాల్లో చేసినటువంటి ఉద్యమాలలో ఆకర్షితుడై సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీలో చేరడం జరిగింది అప్పటినుంచి అనేక ఉద్యమాలలో తన అనుభవాలను తన సూచనలను చేయడం జరిగింది వృద్ధాప్యంలో కూడా పార్టీ కోసం కమిట్మెంట్ ఉన్న కామ్రేడ్ రైతు ఉద్యమాలలో అనేక కార్యక్రమంలో పాల్గొన్నటువంటి కామ్రేడ్ ఆ కామ్రేడ్ లేకపోవడం ఈ గ్రామానికి మరియు సిపిఐ ఎంఎల్ మాస్ అండ్ పార్టీకి తీరని లోటు అని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ డివిజన్ నాయకులు మేక రామనాథం ధరావతు లక్ష్మణ్ మండల నాయకులు కేలోత్ ఎంకన్న కూరాకుల నరసయ్య గుణగంటి వీరబాబు పుప్పాల రామారావు ఆదేపు సత్యం ప్రగతిశీల యువజన సంఘం పివైఎల్ రఘునాథపాలెం మండల కార్యదర్శి ఇస్లావత్ రమేష్ గరికల రామయ్య తదితరులు పాల్గొన్నారు.

## సావిత్రమ్మ కుటుంబాన్ని పరామర్శించిన ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్



**ఖమ్మం ప్రతినిధి (ప్రజా జ్యోతి) :** ఎదులాపురం మున్సిపాలిటీ, జలగం నగర్ కి చెందిన పసుపులేటి.సావిత్రమ్మ(70),ఇటీవల గత కొంతకాలం గా గొంతు క్యాన్సర్ తో బాధపడుతూ రెండు రోజుల క్రితం మృతి చెందారు.మృతి చెందిన విషయం తెలుసుకొని ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి తన వంతు సహాయంగా అర కింటా బియ్యం అందజేసిన భూక్యా.సురేష్ నాయక్.అలాగే వారి ఆత్మకి శాంతి కలగాలని భగవంతునికి ప్రార్థించారు.ఏళ్ల వేళలా కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని భరోసా కల్పించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కాంగ్రెస్ నాయకులు సంగయ్య,వెంకట్రావు,ఖాజా మియా,నాగయ్య, కళ్లెం. శేశిరెడ్డి ,నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## రవీంద్ర కుటుంబానికి పలువురి పరామర్శ

**డిసిసి అధ్యక్షులు పూవాళ్ళ దుర్గ ప్రసాద్, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు**



**ఖమ్మం ప్రతినిధి (ప్రజా జ్యోతి) :** ఖమ్మం నగరంలోని సారధి నగర్ నందు ఇటీవల మరణించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు తవిడబోయిన రవీంద్ర చిత్ర పటానికి రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు,డిసిసి అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ పూలమాలలు వేసి నివాళులు అర్పించి,వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు..ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు మొక్క శేఖర్ గౌడ్, ఖమ్మం నగర కాంగ్రెస్ పార్టీ ఓబీసీ సెల్ అధ్యక్షులు బాణాలా లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్లాస్టిక్ కవర్స్ వాడితే జరిమానా విధిస్తాం



**ఖమ్మం ప్రతినిధి, (ప్రజా జ్యోతి) :** ఖమ్మం నగర పాలక సంస్థ ప్లాస్టిక్ కవర్స్ ప్లాస్టిక్ బాటిల్స్ వాడి ఎక్కడబడితే అక్కడ వేస్తే జరిమానా ఉంటుంది దీని నిమిత్తం 32 వ డివిజన్ కిన్నెరసాని థియేటర్ రోడ్లో కాలువలో చెత్త వాటర్ బాటిల్స్ ప్లాస్టిక్ కవర్స్ వేసినందుకుగాను కర్రీ పాయింట్ యజమానికి 3000 రూపాయలు జరిమానా విధించిన మున్సిపల్ అధికారులు.

## నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

సత్తుపల్లి, మార్చి15 (ప్రజా జ్యోతి) : పట్టణంలోని 33 /11 కెవి విద్యుత్ మెయింటెన్స్ నిమిత్తం, లైన్ క్లియరెన్స్ నిమిత్తం ఉదయం 8 గంటల నుండి 9 గంటల వరకు సత్తుపల్లి సబ్ స్టేషన్ పరిధిలోని వెంగళరావు నగర్,ద్వారకాపురి కాలనీ, పోస్ట్ ఆఫీస్ రోడ్,లలిత కుమారి హాస్పిటల్ రోడ్, జూపల్లి కంటి హాస్పిటల్, మహాత్మా గాంధీ రోడ్ కల్పతరువు రోడ్,అవని వెంచర్లు విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని,పట్టణ ఏఈ శరత్ తెలిపారు. వినియోగదారులందరూ సహకరించాలని కోరారు.

## సాగు నీరు వృథా కాకుండా చర్యలు చేపట్టాలి

### స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శ్రీజ



**ఖమ్మం ప్రతినిధి, (ప్రజా జ్యోతి) :** సాగునీరు వృధా కాకుండా పకడ్బందీ చర్యలు చేపట్టనున్నట్లు స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ అన్నారు. శని వారం అదనపు కలెక్టర్, ముదిగొండ మండలం కమలాపురం గ్రామంలో పర్య టించి, చెరువును, కాల్వను, పంటలను పరిశీలించి, రైతులతో మాట్లాడారు. రైతులతో ఏ ఏ పంటలు, నీరు అందుతున్నది, కోతలకు సమయం గురించి అడిగి తెలుసుకున్నారు. గ్రామ స్థాయి కమిటీ అప్రమత్తంగా ఉండాలని, క్షేత్ర స్థాయిలో సమస్యలు తలెత్తకుండా చూడాలని అన్నారు. సాగునీరు వృధా కాకుండా చూడాలని, ఒక్క ఎకరా పంట ఎండకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలని, నీటి సరఫరా సక్రమంగా జరిగేలా చూడాలని అధికారులను ఆదేశించారు. ఆమె వెంట సంబంధిత అధికారులు ఉన్నారు.

## డిప్యూటీ జైలర్‌గా కుటుంబ రాజు



**సత్తుపల్లి మార్చి15 (ప్రజా జ్యోతి) :** పట్టణంలోని సబ్ జైల్ లో జైలర్ గా ఉబ్బల కుటుంబ రాజు శనివారం బాధ్యతలు స్వీకరించినారు. గతంలో జైలర్ గా పని చేసిన సోమరాజు ప్రవీణ్ సస్పెండ్ కాగా,ఆయన స్థానంలో బాధ్యతలు చేపట్టారు. ఉబ్బల కుటుంబ రాజు మధిర సబ్ జైలర్ గా చేసి ట్రాన్స్ ఫర్ లో భాగంగా సత్తుపల్లిలో బాధ్యతలు చేపట్టినారు. ఇతను వేంసూర్ మండలంలోని కందుకూరు గ్రామానికి చెందిన వ్యక్తిగా, సత్తుపల్లి లోనే విద్యాభ్యాసం కొనసాగించారు.

## కనుల పండుగగా వీరభద్రస్వామి కళ్యాణం

**కారేపల్లి, మార్చి15, (ప్రజా జ్యోతి) :** కోరిన కోరికలు తీర్చి భక్తుల కొంగు బంగారం గా పూజలు అందుకుంటున్న వీరభద్ర స్వామి సమేత భద్రకాళి స్వామి కళ్యాణం శుక్రవారం రాత్రి అంగరంగ వైభవంగా నిర్వహించారు. మండల పరిధిలోని పోలంపల్లి గ్రామంలో కొలువై ఉన్న వీరభద్ర స్వామి సమేత భద్రకాళి అమ్మవారు మహాశివ కల్యాణం ఆలయ ధర్మకర్త మూతి వీరభద్ర, పూజారి ముద్దొజు అశోక్ చారి ఆధ్వర్యంలో అశేష భక్త జన సందోహం నడుమ అంగరంగ వైభవంగా చేపట్టారు. ఉదయం నుంచి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయంత్రం మహిళలు పూజా కార్యక్రమాలు చేపట్టారు. ఉదయం గణపతి పూజ, కలశ స్థాపన, అఖండ దీపం, రాత్రి 7 గంటలకు వీరభద్ర స్వామి సమేత భద్రకాళి అమ్మవార్ల కళ్యాణ మహోత్సవ వేలాది భక్తుల మధ్య అంగరంగ వైభవంగా నిర్వహించారు. కళ్యాణ క్రతువు నిర్వహించే అర్చకులు జరిగే ఘట్టాన్ని వివరిస్తూ కళ్యాణాన్ని నిర్వహించారు.



# వినియోగదారుల హక్కుల చట్టాన్ని సద్వినియోగం చేసుకోవాలి

**కల్లూరు, మార్చి 15 (ప్రజా జ్యోతి):** కల్లూరు మండలం,ముగ్గు వెంకటాపురం (చైతన్య నగర్ )గ్రామం లో అంతర్జాతీయ వినియోగదారుల దినోత్సవ వేడుకలను బహుజన అభ్యుదయ సేవా సమితి కి అనుబందంగా నడుస్తున్న హ్యూమన్ రైట్స్ సొసైటీ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు.కార్యక్రమంలో హ్యూమన్ రైట్స్ సొసైటీ వ్యవస్థాపకులు ఆదూరి ఆనందం మాట్లాడుతూ నాణ్యతలేని వస్తువులు,కల్తీ పదార్థాలు మార్కెట్లోనికి వచ్చి మనిషి మనుగడను,ఆరోగ్యాన్ని దెబ్బతిస్తున్నాయని,వాటిని ప్రశ్నించేందుకు ప్రతి పౌరుణ్ణి హ్యూమన్ రైట్స్ సొసైటీ చైతన్య పరుస్తుందని అన్నారు.మనం ప్రశ్నించే వరకు ఈ మోసాలు ఆగవని అన్నారు.అనంతరం కో ఫౌండర్ ఆదూరి మణి,జాతీయ అధ్యక్షులు ఇనపనూరి మహేందర్ నాథ్,జాతీయ ప్రోగ్రాం కోఆర్డినేటర్ కోట వెంకట్,రాష్ట్ర ఉపాధ్యక్షులు గోగుల వెంకటేశ్వరరావు,మాట్లాడుతూ ఏదైనా వస్తువు కొన్నప్పుడు తప్పనిసరిగా బిల్లు తీసుకోవాలని, ఎక్స్పైరీ డేట్ చూసుకోవాలని కోరారు.వినియోదారులు మోసానికి గురైనా,ఏ షాప్ లోనైనా యం ఆర్ పి రేటు కంటే ఎక్కువ ధరకు వినియోగదారుడికి అమ్మినా అందుకు సంబందించిన ఆధారాలతో జిల్లా వినియోగదారుల ఫోరమ్ లో పిర్యాదు చేసి తగు న్యాయం పొందవచ్చని



సూచించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ కువ్వారపు విజయరావు,రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చిల్లిముంత వెంకటేశ్వరావు,రాష్ట్ర జనరల్ సెక్రటరీ అయిలూరు శ్రీనివాసరెడ్డి,రాష్ట్ర ప్రోగ్రాం కోఆర్డినేటర్ కన్నెపోగు వెంకటేశ్వరావు,ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర జనరల్ సెక్రటరీ పఠాన్ రోషిని ఖాన్,ఖమ్మం జిల్లా ఉపాధ్యక్షులు కోట అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఇఫ్తార్ ఇందులో పాల్గొన్న మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

**ఖమ్మం ప్రతినిధి, (ప్రజా జ్యోతి) :** స్థానిక కాల్వఒడ్డు లోని దారుల్ ఉలూమ్ మదర్సా నందు జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, పోలీస్ కమిషనర్ సునీల్ దత్ లతో కలిసి ఇఫ్తార్ విందులో పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళీ శాఖల మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వరావు. ఆన%శీ%తరం మంత్రి, కలెక్టర్ లు ప్రత్యేక నమాజ్ ప్రార్థనలు ఆచరించారు. ఇట్టి విందులో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు పాల్గొన్నారు.





# ఎస్సీ వర్గీకరణ తక్షణమే అమలు చేయాలి

**వర్గీకరణ తర్వాతే గ్రూప్స్ నియామకాలు చేపట్టాలి**

**ఎస్సీల్లో ఏబిసిడి కేటగిరి లేకుండానే గ్రూప్స్ నియామకాలు తగునా...!**

**కల్లూరులో ఎమ్మార్పీఎస్ 3 వ రోజు రిలే నిరాహార దీక్షలు**

**కల్లూరు,మార్చి 15(ప్రజా జ్యోతి):** ఎస్సీ వర్గీకరణ చట్టం అమలయ్యే వరకు గ్రూప్స్ లో ఎలాంటి ఉద్యోగ నియామకాలు ఆపాలని డిమాండ్ చేస్తూ పద్మ శ్రీ అవార్డు గ్రహీత,మంద కృష్ణమాదిగ పిలుపు మేరకు కల్లూరు ఎమ్మార్పీఎస్ మండల కమిటీ ఆధ్వర్యంలో 3 వ రోజు రిలే నిరాహారదీక్షలు చేపట్టారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిగారు అసెంబ్లీ సాక్షిగా సుప్రీం కోర్టు తీర్పు పట్ల హర్షం వ్యక్తం చేస్తూ దేశంలో మొట్ట మొదట ఎస్సీ వర్గీకరణ ను చేపట్టి సుప్రీం కోర్టు తీర్పును అమలు పరచిన రాష్ట్రం గా తెలంగాణే ఉంటుందని హామీ ఇచ్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన మాటకు కట్టుబడి ఉండాలని డిమాండ్ చేశారు.సిఎం రేవంత్ రెడ్డి గారు వర్గీకరణ పట్ల మాటల్లో చూపిన చిత్తశుద్ధి,చేతల్లో కనబడటం లేదని విమర్శించారు.ఒక పక్క వర్గీకరణ కోసం 30 ఏళ్ళగా ఎమ్మార్పీఎస్ చేస్తున్న పోరాటానికి న్యాయం చేస్తానంటునే,మరో ప్రక్క ఉద్యోగ నియామకాలైన గ్రూప్స్ మరియు ఇతర శాఖల్లో ఆగమేగాలమీద ఫలితాలు వెల్లడించి నియామకాల ప్రక్రియ చేపట్టడం మాదిగ మాదిగ ఉపకులాకు తీవ్ర అన్యాయం చేయడమేనని విమర్శించారు. మేము ఎస్సీ యేతర నిరుద్యోగులకు వ్యతిరేకం కాదని ,ప్రభుత్వ ఉద్యోగ నియామకాల్లో ఎస్సీ మాదిగ సహా అన్ని ఉపకులాలకు న్యాయం జరగాలనేదే మాన్య మంద కృష్ణమాదిగ



పోరాటమని వివరించారు.సిఎం రేవంత్ రెడ్డి ఎవరి ఒత్తిడికి తలొగ్గి ఇలాంటి నిర్ణయాలు తీసుకుంటున్నారో గాని,రాష్ట్రం లో యావత్ మాదిగ సమాజం,ప్రజలు అన్ని విషియాలు గమనిస్తున్నారని సమయమొచ్చినప్పుడు మూల్యం చెల్లించక తప్పదన్నారు.కార్యక్రమంలో మాజీ ఎంపీపీ జొన్నలగడ్డ గోపాలస్వామి, మాజీ ఎంపీటీసీ ఖమ్మంపాటి పుల్లారావు,మాజీ వార్డు సభ్యులు కొత్తపల్లి వెంకటేశ్వర్లు,రావూరి సీతారాములు,గుండ్రా తిరుమలరావు,ఇనపనూరి వెంకటేశ్వర్లు,ఖమ్మంపాటి బాబురావు,నాగేశ్వరరావు, కనకపూడి జయరాజు,తెల్లూరి భాస్కరరావు,గొర్రెపాటి వేణు, గద్దల వెంకటేశ్వర్లు,ఖమ్మంపాటి దేవదాసు, కిన్నెర యాకోబు, వెల్పుల వరదయ్య,ఖమ్మంపాటి వెంకటి (ఎర్రోడు),చెరుకుపల్లి శేఖర్, తదితర నాయకులు పాల్గొన్నారు.

## మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయంలో షేక్ ఇమామ్, అభిషేక్ జన్మదిన వేడుకలు

**ఖమ్మం ప్రతినిధి, (ప్రజా జ్యోతి) :** తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఖమ్మం క్యాంపు కార్యాలయంలో టెలికాం అడ్వైజరీ కమిటీ మెంబర్ షేక్ ఇమామ్, కరాటే వేణు కుమారుడు అభిషేక్ జన్మదిన వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. క్యాంపు కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై జన్మదినం జరుపుకుంటున్న వారిద్దరికి శుభాకాంక్షలు తెలిపి కేక్ కట్ చేయించారు. ఖమ్మం నగరంతో పాటు వివిధ ప్రాంతాలకు చెందిన నాయకులు ఈ వేడుకల్లో పాల్గొని ఇమామ్, అభిషేక్ కు జన్మదిన వేడుకలను తెలిపారు. నిండు నూరేళ్లు చల్లగా ఉండాలని ఆకాంక్షించారు.

